# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

బుధవారం 15 నవంబర్ 2023 పేజీలు : 6






## నేటి బాలలే రేపటి భవిష్యత్తుకు పునాదులు

▶▶ ఆర్డీవో కిరణ్ కుమార్

4 లో



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన మంగళవారం శ్రీ అలమేలుమంగ మోహినీ అవతారంలో దర్శనమిస్తే, రాత్రి 7.30 నుంచి 11 గంటల వరకు గజవాహనంపై సిరుల తల్లి విహరిస్తూ భక్తులను అనుగ్రహించింది. వాహనాల ముందు భాగాన అశ్వాలు, వృషభాలు, గజరాజులు ఠీవిగా ముందుకు కదులుతుంటే, వేద పండితుల వేద మంత్రోచ్చారణలు, భక్తుల కోలాటాలు, భజనల నడుమ అమ్మవారు విశేషాలంకార భూషితురాలై మాడ వీధుల్లో ఊరేగారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు పట్టి పద్మావతీ దేవిని సేవించుకున్నారు.

తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్)

## టీటీడీ ఉద్యోగులకు వరాల జల్లు..!

5

# పుణ్యక్షేత్రం.. భక్తి పారవశ్యం

### పల్లకి, గజ వాహన సేవల్లో... తరించిన భక్త జనం

- ▶▶ సిరుల తల్లి అభయం, అనుగ్రహం
- ▶▶ మోహినీ అలంకారంలో అలమేలు మంగ అభయం
- ▶▶ రాత్రి గజ వాహనంపై పద్మావతి అమ్మవారి దర్శనం
- ▶▶ ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శన
- ▶▶ అంగరంగ వైభవంగా సాగుతున్న కార్తీకమాస బ్రహ్మోత్సవాలు





## చంద్రబాబు తోనే.. రాష్ట్రాభివృద్ధి

▶▶ మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

▶▶ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలిగే ఏకైక వ్యక్తి చంద్రబాబు

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలిగే ఏకైక వ్యక్తి చంద్రబాబు అని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ఉండాలన్నా, రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా పేద బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధి పథంలో ఉండాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు

ప్రత్యేక ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

2

## శ్రీవారి మెట్ల వద్ద చిరుత!

తిరుమలలో మళ్లీ చిరుత కలకలం

భక్తుల్లో ఆందోళన.. టిటిడి అప్రమత్తం



3

## ఆ భగవంతుడిచ్చిన ధైర్యం

- ▶▶ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు
- ▶▶ సోమిరెడ్డి ఉడత బెదిరింపులకు భయపడను
- ▶▶ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

3



ప్రజాప్రశ్న బుధవారం 15 నవంబర్ 2023

# పుణ్యక్షేత్రం.. భక్తి పారవశ్యం



**తిరుపతి బ్యూరో ప్రశ్న న్యూస్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన మంగళవారం శ్రీ అలమేలుమంగ మోహినీ అవతారంలో దర్శనమిస్తే, రాత్రి 7.30 నుంచి 11 గంటల వరకు గజవాహనంపై సిరుల తల్లి విహరిస్తూ భక్తులను అనుగ్రహించింది. వాహనాల ముందు భాగాన అశ్వాలు, వృషభాలు, గజరాజులు ఠీవిగా ముందుకు కదులుతుంటే, వేద పండితుల వేద మంత్రోచ్ఛారణలు, భక్తుల కోలాటాలు, భజనల నడుమ అమ్మవారు విశేషాలంకార భూషితురాలై మాడ వీధుల్లో ఊరేగారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు పట్టి పద్మావతీ దేవిని సేవించుకున్నారు. వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించిన పల్లకిపై వివిధ రకాల ఆభరణాలతో అలంకరించిన అమ్మవారి మోహినీ అవతారం భౌతికంగా జగన్మోహహకత్వాన్నీ, ఆధ్యాత్మికంగా మాయతీతశుద్ధ సత్త్వస్వరూపా సాక్షాత్కారాన్ని ఏక సమయంలో సిద్ధింపజేస్తోంది. అన్ని జన్మల్లోకి ఉత్తమమైన మానవ జన్మలో ఆత్మసాక్షాత్కారాన్ని పొందలేక, పరమాత్మను చేరుకోలేక అల్లాడుతున్న మానవులు తనను ఆశ్రయిస్తే మాయ తొలగి మరుజన్మలేని శాశ్వత జ్ఞానాన్ని అందిస్తానని తెలియజేయడమే ఈ వాహన సేవ ప్రత్యేకమని పండితులు తెలిపారు. వాహన సేవ అనంతరం మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 గంటల వరకు శ్రీ కృష్ణ స్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేశారు. మధ్యాహ్నం పద్మావతీ దేవికి వసంతోత్సవం వేడుకగా నిర్వహించారు.

## గజవాహనంపై పద్మావతి అమ్మవారు దర్శనం

తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజు మంగళవారం రాత్రి విశేషమైన గజ వాహనంపై శ్రీ మహాలక్ష్మీ అలంకారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఆలయం వద్దగల వాహన మండపంలో రాత్రి 7 నుండి 8 గంటల వరకు అమ్మవారి వాహనసేవ ఏకాంతంగా జరిగింది. అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైనది ఈ గజవాహన సేవ. గజం ఐశ్వర్య సూచకం. అందుకే "ఆగజాంతగం ఐశ్వర్యం" అని ఆర్యోక్తి. పాలసంద్రంలో ప్రభవించిన సిరులతల్లికి గజరాజులు భక్తితో అభిషేకించాయని వేదాంతదేశికులు శ్రీస్తుతి చేశారు. నిద్ర లేవగానే ఐశ్వర్యానికి ప్రతీక అయిన ఏనుగును దర్శించడం వల్ల భోగభాగ్యాలు అభివృద్ధి అవుతాయి. ఏనుగు ఓంకారానికీ, విశ్వానికీ సంకేతమని చెబుతారు

## ఆకట్టుకున్న కళా బృందాల ప్రదర్శన

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన మంగళవారం ఉదయం పల్లకీ సేవలో వివిధ రాష్ట్రల నుంచి విచ్చేసిన కళాబృందాలు అద్భుత ప్రదర్శనలిచ్చాయి . టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 12 కళాబృందాలలోని కళాకారులు సంగీత నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవశింప చేశారు. బెంగుళూరుకు చెందిన 25 మంది కళాకారులు వివిధ దేవతామూర్తుల రూపంలో దేవీ స్తుతి, 20 మంది యువతులు గుజరాతి గర్భ డాన్స్, మరో 19 యువ కళాకారులు గాండియా డాన్స్, 30 మంది కళాకారులు తెలంగాణ దింసా ట్రైబల్ డాన్స్ కనువిందు చేసింది. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు చెందిన భారతి కూచిపూడి డాన్స్ అకాడమీ చెందిన 25 మంది యువతుల బృందం, సహస్ర క్రియేటివ్ అకాడమీకి చెందిన 26 మంది కళాకారుల బృందం ప్రదర్శించిన అన్నమయ్య సంకీర్తనలకు కూచిపూడి నృత్య ప్రదర్శన నయనానందకరంగా సాగింది. కేరళ రాష్ట్రం పలక్కడ్ కు చెందిన 16 మంది మహిళల బృందం చండి మేళం ప్రదర్శన ఆకట్టుకుంది. తిరుపతి శ్రీనివాస పద్మావతి భజన బృందం కు చెందిన 23 మంది యువతులు దుర్గ నృత్య రూపకం, ఎస్వీ సంగీత నృత్య కళాశాలకు చెందిన 22 మంది విద్యార్థుల బృందం భరతనాట్యం, కోలాటాలు భక్తులను పరవశింప చేశాయి. ఈవాహనసేవల్లో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, చంద్రగిరి ఎమ్మెల్యే డా.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఈఓ డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి, జెఈఓలు వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీఈవో గోవింద రాజన్, వి ఎస్ ఓ బాలిరెడ్డి, ఏఈఓ రమేష్, సూపరిండెండెంట్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి



**ప్రత్యేక ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలిగే ఏకైక వ్యక్తి చంద్రబాబు అని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ఉండాలన్నా, రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా పేద బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధి పథంలో ఉండాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారుభవిషత్ కి గ్యారెంటీ – ఇది బాబు గ్యారెంటీ ప్రచారంలో ఆయన ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా.గూడూరు పట్టణం 13వ వార్డు శివాలయం వీధి లో స్థానిక నాయకులు ఎండీ నాజరుద్దీన్, సిరాజ్,మొబిన్, సద్దాం తో ఆయన కలసి ఇంటింటికి తిరుగుతూ పథకాల గురించి తెలుపుతూ భవిష్యత్ కి గ్యారెంటీ బాండ్ లను అందించి, ప్రజావేదిక లో పాల్గొని బాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి – సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు..మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అన్ని విధాల వెనకబడి పోయింది.గతంలో చంద్రబాబు నాయుడు గమ ఉన్నపుడు అన్నింటిలో ముందుండే రాష్ట్రం ఈ రోజు ఎలా ఉందొ ప్రజలకు తెలుసు.రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులో లేదు, రాజా రెడ్డి రాజ్యాంగం అమలు లో ఉంది. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని ఎదురు మాట్లాడితే కేసులు పెట్టించడం చేస్తుంది.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు తో కలసి రాష్ట్రంలో ఉన్న సైకో ఈ పాలనకు స్వస్తి చెప్పాలని కలసి పనిచేస్తున్నారు.గురువారం తెలుగుదేశం – జనసేన ఆత్మీయ సమావేశం పట్టణంలోని తాళ్ళమ్మ దేవస్థానం నందు ఏర్పాటు చేసున్నాం.ఆ సమావేశంలో నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను ఎలా ముందుకు తీసుకెళ్లాలో నిర్ణయించుకుంటామని అన్నారు.రాష్ట్రంలో ప్రజలందరూ ఎపుడు ఎ సైకో పాలన నుండి విముక్తి కలుగుతుందో అని ఎదురుచూస్తున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,దువ్వూరు రవీంద్ర రెడ్డి,మాజీ కౌన్సిలర్లు వాటంబేటీ శివకుమార్,తాతపూడి ఇశ్రాయేలు కుమార్,నరసింహ నాయుడు,మైనారిటీ నాయకులు అబ్దుల్ రహీం,అలీ హుస్సేన్,వాసిలి ప్రవీణ్,చక్రవర్తి,జనార్దన్ రెడ్డి,అమరయ్య నాయుడు,యువత వేముల సునీల్,గుండాల సందీప్,శ్రీకాంత్,వెంకట సాయి,పార్వతయ్య, స్థానికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







ప్రజాప్రశ్న
బుధవారం 15 నవంబర్ 2023



# శ్రీవారి మెట్ల వద్ద చిరుత..!

**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** బితిరుమలలో మరోసారి చిరుత కలకలం రేగింది. సోమవారం సాయంత్రం శ్రీవారి మెట్టు మార్గంలో చిరుత కనిపించిందని భక్తులు అధికారులకు తెలిపారు. గతంలో చిరుత దాడిలో ఆరేళ్ల చిన్నారి చనిపోయిన విషయం తెలిసిందే. శ్రీవారి మెట్ల వద్ద సోమవారం రాత్రి చిరుత కనిపించిందని కొందరు భక్తులు అధికారులకు సమాచారం ఇచ్చారు. మెట్ల మార్గం నుంచి చిరుత వెళ్లినట్లు చెబుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.అయితే ట్రాప్ కెమెరాల్లో మాత్రం చిరుత కదలికలు లేవని అధికారులు తెలిపారు. గతంలో ఓ చిన్నారిని చిరుత ఎత్తుకెళ్లి హతమార్చిన క్రమంలో స్వామి వారి భక్తులను గుంపులు గుంపులుగా మాత్రమే నడక మార్గంలో అనుమతిస్తున్నారు. నడక మార్గంలో గత కొద్ది రోజులుగా చిరుత, ఇతర క్రూర జంతువుల సంచారం ఎక్కువ కావడంతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అప్రమత్తమయ్యారు. ఇందుకోసం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇటు అలిపిరి మార్గంలోనూ, అటు శ్రీవారి మెట్ల మార్గం వద్ద కూడా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. చిరుత, ఎలుగుబంట్లు వంటివి కనిపిస్తుండడంతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. చిన్న పిల్లల విషయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.

# మినీ గురుకులంలో బాలల హక్కుల మీద అవగాహన సదస్సు






**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు స్థానిక టూ టౌన్ నందు ఎస్ కే ఆర్ ఆవరణంలో ఉన్న మినీ గురుకులం నందు గూడూరు కోర్టు న్యాయవాదులు బాలల హక్కుల మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ అవగాహన సదస్సులో న్యాయవా-ాది కోటేశ్వరరావు మాట్లాడుతూ మీరు మీ హక్కులు తెలుసుకోగలిగితే రేపు పొద్దున మీ భవిష్యత్తు బాగుంటుంది అంతే కాకుండా రేపు పొద్దున మీరు మంచి చదువులు చదువుకుంటే మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన వాళ్ళుగా ఉంటారు మీరు ఇప్పటినుంచి మంచి నడవడిక నేర్చుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు న్యాయవాదులు తాహెర్ సుమన్ పి ఎల్ వి రామ్ సుబ్బయ్య మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆ భగవంతుడిచ్చిన ధైర్యం



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఆ భగవంతుడు ఇచ్చిన ధైర్యం .సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడే పిరికివాడిని కానని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు లోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్టీ లబ్ధిదారులకు హౌసింగ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్కల భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు, అవరోధాలు సృష్టించినా పేదవాడికి న్యాయం చేసే విషయంలో రాజీ పడే పనే లేదన్నారు. అధికారంలో లేనప్పుడు, ప్రతిపక్ష శాసన సభ్యునిగా ఉన్నప్పుడే న్యాయం కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. పేదవాడికి ఇల్లు నిర్మించాలనే ఉద్దేశంతో మీ ఇంటి బిడ్డగా.మంత్రిగా.పొదలకూరు మండలాన్ని ప్రత్యేకంగా నుడా కింద చేర్చినట్లు చెప్పారు. పొదలకూరుకు ప్రతినిత్యం తాగునీరు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. టిడిపి పాలనలో తెలుగుదేశం నాయకులకు,కార్యకర్తలకు మాత్రమే ఇళ్లు ఇచ్చారని,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారికి ఎవరికీ ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వంలో ఇల్లు కట్టుకుంటామని ముందుకు వచ్చిన వారందరికీ ఇళ్ల స్థలంతో పాటు, ఇంటిని కూడా మంజూరు చేసినట్లు చెప్పారు. ఇల్లు లేని వారు.బాడుగిళ్లలో ఉన్నవారు .ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా ఇళ్ల స్థలంతో పాటు, ఇంటిని కూడామంజూరు చేస్తామని తెలిపారు. సోమిరెడ్డి తన జీవితం సర్వేపల్లి కే అంకితం అంటున్నారని. సర్వేపల్లి ప్రజలు మీ జీవితం మాకు అంకితం చేయొద్దని. నాలుగు సార్లు ఓడించినా. ఆయన ఇంకా అంకితం చేస్తానని అంటున్నారని పేర్కొన్నారు. ఇందుకు కారణం సర్వేపల్లి ని దోపిడీ చేయడానికేనని విమర్శించారు. సోమిరెడ్డి జీవితం సర్వేపల్లి దోపిడీకే అంకితం అంటే బాగుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# నేటి బాలలే రేపటి పౌరులు

- ప్రధానోపాధ్యాయులు కె. ప్రభుదాస్
- కురుగొండలో ఘనంగా బాలల దినోత్సవం

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం కురుగొండ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు కే ప్రభుదాస్, ఉపాధ్యాయురాలు జి. హిమబిందు ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోజోహార్ లాల్ నెహ్రూ జయంతిని జరుపుకున్నారు. బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మొదటగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, నెహ్రు చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమం ప్రారంభించారు. ఆనంతరం వారు మాట్లాడుతూ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని వారుతరగతి గదిలో దేశ భవిష్యత్తు ఉందని విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళ్లాలని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని విద్యార్థులను కోరారు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా దేవర మనోహర్




చంద్రగిరి నియోజకవర్గ జనసేన బాధ్యులు దేవర మనోహర్ కు సమన్వయ బాధ్యతలు

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** చంద్రగిరి నియోజకవర్గం అసెంబ్లీ నియోజకవర్గాల తెదేపా - జనసేన సమన్వ జనసేన జిల్లా కార్యదర్శి దేవర మనోహర్ కు తెదేపా-జనసేన కుసమన్వయ బాధ్యతలు అప్పగించారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం యర్రావారిపాలెం మండలానికి చెందిన మనోహర్ ను చంద్రగిరి నియోజకవర్గ జనసేన సమన్వయ బాధ్యుడుగా నియామించారు. అధికార వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ఇసుక మట్టి భూదందలపై ఆయన పోరాటం చేయటమే కాకుండా జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వంతో పోరాడి న్యాయం చేస్తూ పార్టీ నుంచి ప్రజలకి తీసుకెళ్లారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆయన పరితీరును గుర్తించి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గం అసెంబ్లీ నియోజకవర్గాల తెదేపా - జనసేన సమన్వయ బాధ్యుడుగా చంద్రగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ గా దేవర మనోహర్ నియామకం జనసేన పార్టీ అధిష్టానం ఉత్తర్వులు విడుదల చేశారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్,పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్,జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ మరియు పార్టీ పెద్దలకు, తనతో కలిసి నడిచిన ప్రతి జనసేన నాయకులకు, కార్యకర్తలకు,వీర మహిళలకు, జనసైనికులకు దేవర మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాప్రశ్న బుధవారం 15 నవంబర్ 2023

# నేటి బాలలే రేపటి భవిష్యత్తుకు పునాదులు

- ప్రతిఒక్కరి జీవితంలో బాల్యదశ మరుపు రానిది.
- పిల్లలు చదువులో రాణించడంతోపాటు
- వినూత్న ఆలోచనలకు, సృజనాత్మకతకు పదును పెట్టాలి
- గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు
- మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి నివాళిలు అర్పించిన గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అన్నారు.మీరే లోకపు భాగ్యవిధాత లు! అని మహాకవి శ్రీశ్రీ .అన్నట్లు పాపం ,పుణ్యం, కష్టం, సుఖం అంటే ఏమీ ఎరుగని అమాయకపు పిల్లలు రేపటి ప్రపంచపు భాగ్యవిధాత లుబాలలే రేపటి మానవాళి భవిష్యత్తు.బాలలే జాతి సంపద, వారే రేపటి భావి భారత పౌరులు.అటువంటి బాలల పట్ల సమాజము ప్రభుత్వాలు అత్యధిక ప్రాముఖ్యతనిచ్చి వారిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. కల్లా కపటం ఎరుగని చిరునవ్వుల చిన్నారులు అంటే మన తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కి ఎంతో ఇష్టం. అందుకని ఆయన పుట్టిన రోజు నవంబర్ 14న మన దేశంలో బాలల దినోత్సవం జరుపు కుంటున్నాము అనీ గూడూరు రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో ) కిరణ్ కుమార్ అన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యాలయం అధికారులు, సిబ్బందిమరియు తహసీల్దార్ లతో కలిసి భారతదేశం మొట్ట మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్డివో మాట్లాడుతూ ప్రపంచంలోని చాలా దేశాలలో ఐక్యరాజ్య సమితి సూచనల మేరకు నవంబరు 20న బాలల దినోత్సవంగాజరుపుకుంటున్నారు.మన దేశ భవిష్యత్తు మన పిల్లల చేతుల్లోనే ఉందని అప్పటి మన ప్రధానమంత్రి నెహ్రూ సగర్వంగాచెప్పే వారు. “నేటి బాలలే భారతదేశ ఆకృతిని అందంగా తయారు చేస్తారు .ఈరోజు మనం తీసుక వచ్చే విధంగా భారతదేశం.యొక్క భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది” అని నెహ్రూ తరచుగా చెప్పేవారు అనీ ఆయన తెలిపారు.ఆ అభిప్రాయంతోనే పిల్లలకు విద్య విషయంలో నెహ్రూ ఏ మాత్రం వెనక్కితగ్గే వారు కాదు. ప్రధాని గా విశేష సేవలు అందించిన నెహ్రూ పిల్లలను అమితంగా ప్రేమించి “చాచా “గా పిలుచుకునే విధంగా ఆ పసి హృదయాలను కొల్లగొట్టిన వ్యక్తి. 1964లో నెహ్రూ గారు మరణించిన తర్వాత ఆయన జన్మించిన రోజును ,తను ప్రేమించిన వ్యక్తుల కోసం కేటాయించాలని నవంబర్ 14 ను పిల్లలకుఅంకితంచేయబడింది .అప్పటి నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవంజరుపుకుంటున్నాము అనీ చెప్పారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే మాటను సీఎం జగన్మోహన్ రెడ్డి నిజం చేస్తున్నారని, బాలల భవిష్యత్‌కు సీఎం జగన్మోహన్ రెడ్డి బంగారు బాటలు వేస్తున్నారని ఆర్డీఓ అన్నారు. శిశువు గర్భంలో పడినప్పటి నుంచి పెరిగి పెద్దయ్యే వరకు ప్రతి దశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలబడుతూ వారి సమగ్ర వికాసానికి కృషి చేస్తోందన్నారు.బాలలు పరిమళించే గులాబీలని, వారి హక్కులను కూడా కాపాడాలని ప్రజలను కోరుతున్నామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలని బాగా చదివించి .ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ లు, సబ్ కలెక్టర్ కార్యాలయం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రచందనం స్మగ్లర్లను ఉక్కు పాదంతో అణిచివేయండి!

- రాయలసీమ పోరాడుతుంది కన్వీనర్ నవీన్ కుమార్



**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ఎర్రచందనం సాగు చేసుకునేందుకు అనుమతించేలా నిర్ణయం తీసుకోవడం స్మగ్లర్లకు రాజమార్గంగా మారుతుందని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ తొందరపాటు నిర్ణయంతో జాతీయ సంపద, ప్రకృతి సంపదైన ఎర్రచందనం స్మగ్లర్ల పాలవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎర్రచందనం విషయంలో తీసుకున్న “తుగ్లక్” ఆలోచనను విరమించుకోవాలని నవీన్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో శేషాచలం కొండలు స్మగ్లర్ల చేతిలో నామరూపాలు లేకుండా పోతాయని నవీన్ అవేదన వ్యక్తం చేశారు. శేషాచలం కొండలను “సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ రూం” పరిధిలోకి తీసుకురండి అని ఆయన కోరారు. శ్రీవారి ఎర్రచందనం సంపద దేశ విదేశాలకు తరలించడానికి స్మగ్లర్లు వినియోగించే రెండు మార్గాలు “నౌకాయానం విమానయానం” ఈ రెండు మార్గాల వద్ద “డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్” స్మగ్లింగ్ ను కట్టడి చేసే కేంద్ర నిఘావర్గాల సహకారం తీసుకొని స్మగ్లర్ల భరతం పట్టి ఉక్కు పాదంతో అణిచి వేయాలన్నారు!

### టిటిడి అటవీ శాఖ అధికారుల జాయింట్ యాక్షన్ ప్లాన్

“ఆపరేషన్ చిరుత” సూపర్ సక్సెస్ అవుతుంది మరి “ఆపరేషన్ ఎర్ర చందనం స్మగ్లర్” లపై ప్రత్యేక దృష్టి ఎందుకు పెట్టడంలేదన్న అనుమానాలు భక్తులలో కలుగుతున్నాయన్నారు. తిరుమల శ్రీవారి శేషాచలం కొండలలో ఎర్రచందనం స్మగ్లర్ల కదలికలను సీసీ కెమెరాల ద్వారా జల్లెడ పట్టి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచి వేయాలన్నారు. టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో శేషాచలం కొండలలో ఎర్రచందనాన్ని దర్జాగా తరలిస్తున్న “పుష్పా”ల అణచివేత పై ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చించి కఠిన నిర్ణయం తీసుకొని శ్రీవారి సంపదను కాపాడాలన్నారు. తిరుమల అలిపిరి నడక మార్గంలో భక్తులపై దాడి చేస్తున్న “చిరుతలను బోనులు పెట్టీ చిటికెలో బందించి పట్టేస్తున్న” టీటీడీ,అటవీ శాఖ అధికారులు “పుష్పా” లను బంధించడంపై ఎందుకు దృష్టి పెట్టడం లేదన్న అనుమానాలు భక్తులలో కలుగుతున్నాయన్నారు. తిరుమల శ్రీవారి శేషాచలం కొండలలో నుంచి ఎర్రచందనం దుంగలు రోడ్లపైకి ఎలా రాగలుగుతున్నాయి ఎక్సిట్ దారులు ఎంట్రీ దారులు ఎక్కడెక్కడ ఉన్నాయి?ఎన్ని ఉన్నాయి?అని గుర్తించి ఆయా మార్గాలలో హై టెక్నాలజీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి “శేషాచలం కమాండ్ కంట్రోల్ రూమ్” ద్వారా 24ఐ7 పర్యవేక్షించేలా టీటీడీ ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో పటిష్ఠమైన చర్యలు చేపట్టాలన్నారు. శేషాచలం కొండల మంచి తరలిస్తున్న ఎర్రచందనం స్మగ్లర్లు అధికారుల, భక్తుల దృష్టి మరలించేందుకు తూతూ మంత్రంగా ఎప్పుడు పట్టుబడినా పదుల సంఖ్యలో ఎర్రచందనం దుంగలతో పట్టుబడుతూ టాస్క్ ఫోర్స్ అధికారుల కన్నుగప్పి “ఇంటి దొంగల” సంపూర్ణ సహకారంతో భారీ మొత్తంలో బ్యాక్ డోర్ లో తరలించేస్తున్నారా అన్న అనుమానాలు భక్తులలో కలుగుతున్నాయన్నారు. ఎర్రచందనం స్మగ్లర్ల కట్టడికి కేంద్ర ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకొచ్చి అమలు చేయాలని నవీన్ డిమాండ్ చేశారు.

## విజయ సాయి రెడ్డికి ఘన సన్మానం

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైకాపా సీనియర్ పార్టీ నాయకులు ఎంపీ విజయ సాయి రెడ్డికి మంగళవారం తిరుపతి నుంచి నెల్లూరు పర్యటనకు వెళుతున్న ఆయనకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో శ్రీకాళహస్తీశ్వర ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షురాలు బియ్యపు పవిత్ర రెడ్డి వైకాపా శ్రేణులు పానగల్ బైపాస్ సర్కిల్ వద్ద ఘన స్వాగతం పలికారు. ముక్కంటీశ్వరాలయ తీర్థప్రసాదాలు కలంకారి కండలతో సత్కరించారు. కార్యక్రమంలో వైకాపా మైనార్టీ నాయకులు పఠాన్ ఫరీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# మినీ గురుకులంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మయూరి శ్యామ్ యాదవ్, రెండో ఎంఈఓ కాంచన

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు రెండవ పట్టణంలోని మినీ గురుకులం నందు బాలల దినోత్సవం పురస్కరించుకొని వివిధ సాంస్కృతి కార్యక్రమాలు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మరియు రైల్వే డి ఆర్ యు సి సి మెంబెర్ రొటేరియన్ బండి శ్యాంసుందర్ రావు(మయూరి శ్యామ్ యాదవ్), గూడూరు మండల ఎంఈఓ-2 లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ పిల్లలందరూ ఎంతో శ్రద్ధతో బాగా చదవాలని అందరూ క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. ఎంఈఓ-2 కాంచన మాట్లాడుతూ పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు అని అలాగే అందరూ బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆమె ఆకాంక్షించారు, హెడ్ మాస్టర్ మేరీ ప్రియత మాట్లాడుతూ మీరందరు చదువుల మీద దృష్టి పెట్టి బాగా చదివి ఉన్నత స్థితికి రావాలని తద్వారా మీరు మీ కుటుంబ మరియు మన మీనీ గురుకులానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు . అనంతరం మినీ గురుకులంలో ప్రతినెలా క్రమం తప్పకుండా చేసే సామూహిక జన్మదిన వేడుకలను బాలల దినోత్సవం సందర్భంగా భారీ కేకును కట్ చేయించి ఈ నెలలో జన్మించిన 9 మంది విద్యార్థునులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెడ్మాస్టర్ మేరీ ప్రియత ఏ ఈ రాజ్ కుమార్ మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న బుధవారం 15 నవంబర్ 2023






## కారును ఢీకొన్న ఐచర్ వాహనం

### ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర తిరుపతి నుండి చిత్తూరు వైపు వెళ్తున్న కారును వెనుక నుంచి వేగంగా వచ్చిన ఈచర్ వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒంగోలుకు చెందిన సురేష్, లక్ష్మీలకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని హాస్పిటల్ కు తరలించారు. ఈచర్ డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## బటన్ నొక్కితే చాలు

**సత్యవేడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆపదలో చిక్కుకున్న మహిళలు దిశ యాప్లోని బటన్ నొక్కితే చాలు క్షణాల్లో సంఘటన స్థలానికి పోలీసులు వాలిపోతారని తిరుపతి జిల్లా సత్యవేడు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి చెప్పారు.మంగళవారం సత్యవేడులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దిశా యాప్ డౌన్లోడ్ పై ప్రత్యేక డ్రైవ్ జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రభుత్వం దిశ యాప్ను తీసుకొచ్చిందన్నారు. ఇంటర్నెట్ లేకపోయినా దిశయాప్ పనిచేస్తుందన్నారు. అందువల్ల ప్రతి మహిళ దిశ యాప్ను డౌన్లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.స్మార్ట్ ఫోన్ ఉంటే దిశా యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు.మహిళలు ఆపదలో చిక్కుకున్న,గృహహింస లాంటి వేధింపులకు గురైన,ప్రమాదకర పరిస్థితిలో ఉన్నవారు దిశా యాప్లో ఎస్ఓఎస్ చిన్న బటన్ నొక్కితే సమాచారం పోలీస్ కంట్రోల్ రూమ్కి వెళుతుందన్నారు.అక్కడినుంచి సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందువల్ల క్షణాల్లో పోలీసులు సంఘటన స్థలం చేరుకుని ఆపదలో చిక్కుకున్న మహిళలను కాపాడే అవకాశాలు ఉందన్నారు. ప్రభుత్వం దిశా యాప్ను ప్రవేశపెట్టిన తర్వాత ఇప్పటివరకు సత్యవేడు పోలీస్ స్టేషన్ పరిధిలో 15 వేల వరకు దిశా యాప్ మహిళలకు డౌన్లోడ్ చేయించినట్టు ఆయన పేర్కొన్నారు.ఇదేగాక దిశా యాప్లో సురక్షిత ప్రాంతాల వివరాలు,బాధితుల నుంచి సమీప పోలీస్ స్టేషన్ వివరాలు తదితర అనేక ఫీచర్స్ ఉన్నాయన్నారు. కాగా దిశ యాప్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సత్యవేడు పట్టణం గాంధీ విగ్రహం వద్ద ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బృందం, సచివాలయ మహిళా పోలీసులు పలువురు మహిళలకు దిశా యాప్ను డౌన్లోడింగ్ చేయించారు.దిశ యాప్ యొక్క ప్రయోజనాలను వారికి వివరించడం జరిగింది. దాదాపు 100 మందికి దిశ యాప్ను డౌన్లోడ్ చేయించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు రాంబాబు,రాజశేఖర్,సచివాలయ మహిళా పోలీసులు సునీత, నిహారిక, ప్రియాంక, సుకన్య, ప్రత్యూష, జోష్ణ,చంద్రిక తదితరులు పాల్గొన్నారు.



# టీటీడీ ఉద్యోగులకు వరాల జల్లు..!



- ప్రతి ఒక్కరికి ఇట్టి స్థలాలు, బ్రహ్మోత్సవ బహుమానం
- ఒక్కొక్కరికి రూ.14 వేలు, వారికి రూ. 6,850
- కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్

**టీటీడీ ఉద్యోగులకు అదిరిపోయే శుభవార్త అందింది బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ ఉద్యోగులపై వరాల జల్లు కురిపించారు. ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలతో పాటు బ్రహ్మోత్సవం బహుమానం కూడా ప్రకటించారు. కీలక అంశాలపై చర్చించి తీర్మానాలకు ఆమోదం తెలిపారు. ప్రధానంగా కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వ జీవో నెంబర్ 114 మేరకు అర్హత ఉన్న ఉద్యోగిని టీటీడీ రెగ్యులరైజ్ చేస్తామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. అంతేకాదు పలు కీలకమైన పనులకు నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు.**

**తిరుపతి బ్యూరో(ప్రశ్న న్యూస్) :** టీటీడీ పాలక మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకు న్నారు. టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. టీటీడీలోని అర్హులైన ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ఆమోదం తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్న ప్రభుత్వ జీవో నెంబర్ 114 మేరకు.. అర్హత ఉన్న ఉద్యోగులను టీటీడీలో క్రమబద్ధీకరణ చేస్తామని ఛైర్మన్ భూమన ప్రకటించారు. అలిపిరి గోశాల వద్ద ఈ నెల 23 నుంచి శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హెూమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. హెూమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తామని.. హెూమంలో పాల్గొనే భక్తులు రూ.వెయ్యి చెల్లించి టిక్కెట్టు పొందవలసి ఉంటుందని తెలిపారు. టీటీడీ శాశ్వత ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానంగా రూ.14 వేలు అందించాలని.. ఒప్పంద ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం రూ. 6.850 ఇచ్చేందుకు పాలకమండలి అంగీకారం తెలిపిందన్నారు. టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయించిన వడమాల పేట వద్ద గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.25.67 కోట్లు కేటాయిస్తున్నామని.. ఈ సొమ్మును తిరిగి ఉద్యోగులు నుంచి రీయింబర్స్ చేసుకుంటామని చెప్పారు. టీటీడీలో పని చేసే ప్రతి ఒక్క ఉద్యోగికి ఇంటి స్థలం కేటాయిస్తామని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. టీటీడీ పాలకమండలి తీసుకున్న మిగిలిన నిర్ణయాలు ఇలా ఉన్నాయి.. తిరుపతిలోని రామ్ నగర్ క్వార్టర్స్ అభివృద్ధి పనులకు రూ.6.15 కోట్లు కేటాయించారు. ప్రసాదాలు, ముడిసరుకులు నిల్వ ఉంచడానికి రూ.11 కోట్లతో అలిపిరి వద్ద గోడౌన్లు నిర్మాణానికి అంగీకారం తెలిపారు. మంగళం నుంచి రేణిగుంట వరకు రోడ్డు అభివృద్ధి పనులకు రూ.15 కోట్లు కేటాయించారు. ఎంఆర్‌పల్లి జంక్షన్ నుంచి అన్నమయ్య వరకు రోడ్డు అభివృద్ధి పనులకు రూ.4.5 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పుదిపట్ల జంక్షన్ నుంచి వకులమాత ఆలయం వరకు రోడ్డు నిర్మాణంకు రూ.21 కోట్ల పనులకు ఓకే చెప్పారు. ఆయుర్వేద హాస్పిటల్‌లో రూ.1.65 కోట్లతో నూతన భవనం నిర్మాణం..రుయాలో టిబి రోగుల కోసం రూ.1.79 కోట్లతో నూతన వార్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. స్విమ్స్‌లో రూ.3.35 కోట్లతో నూతన భవనాలు నిర్మాణం.. స్విమ్స్‌లో నూతన కార్డియో, న్యూరో బ్లాక్‌ల ఏర్పాటుకు రూ.74 కోట్లు కేటాయించారు. స్విమ్స్‌లో రూ.197 కోట్లతో నూతన ఆధునాతమైన భవనాలు నిర్మాణం.. నడక దారిలో భక్తుల భద్రత కోసం రూ.3.5 కోట్ల వ్యయంతో ట్రాప్ కెమెరాల కొనుగోలుకు ఆమోదం తెలిపారు. కరీంనగర్‌లో పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి రూ.15.54 కోట్లు కేటాయించారు. ప్రాచీన కళలు ప్రోత్సహించడానికి కలంకారి, శిల్పకళల కోసం సాయంకాలం కోర్సులు ప్రారంభిస్తామని టీటీడీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# పేదల పక్షపాతి జగన్మోహన్ రెడ్డి - మళ్లీ జగనన్న సీఎం కావాలి






### మండల కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డి

**రాము ప్రత్యేక ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** పేదల పక్షపాతి సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికె దక్కుతుందని మండల కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డి. అన్నారు.ఆంధ్రప్రదేశ్ కి జగనన్నేఎందుకు కావాలి అనే కార్య క్రమం మంగళవారం సూళ్లురుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు మంగళవారం, ఓజిలి మండలం చిల్లమానుచేను సచివాలయ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి?రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రైతులకు భరో సాఇస్తూ భుజం తట్టి ప్రోత్సహిస్తోంది సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం 53 లక్షల మంది రైతన్నలకు కేవ లంరైతు భరోసా ద్వారా లబ్ధి రూ.33,210 కోట్లు రైతన్నకు ఇంత భరోసా ఇచ్చే ప్రభుత్వాన్ని గతంలో చూశామా అని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌కి జగనేఎందు కు కావాలి ఈ ప్రశ్నకి ప్రజలు కాదు..రాష్ట్ర వ్యాప్తం గా గత 53 నెలలుగా జరిగిన అభివృద్ధే సమాధానంచెప్తోందని ఎన్నికల సమయంలో వందల కొద్ది అలవికాని హామీలు ఇవ్వడం..తీరా ఎన్నికల్లో గెలి చాక మేని ఫెస్టోను మాయం చేయడం రాజకీయ పార్టీలకు పరిపాటిగా మారిపోయింది.కానీ ఆ పరి స్థితిని సమూలంగా మార్చాలని సంకల్పించారు. వైయస్ జగన్ 2019 ఎన్నికల సమయంలో ప్రతి పక్ష నేత హెూదాలో రెండు పేజీలతో మేనిఫెస్టో విడు దల చేశారు.ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన రోజు నుంచి ఈ 53 నెలల కాలంలో దానిని చిత్త శుద్ధితో అమలు చేసి..ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని అన్నారు.ఒక నాయకుని సమర్ధతకి ఇంతకంటే ఇంకా ఏం కావాలని అన్నారు.మాను చేను సచివాల యం పరిధిలోని ప్రజలకు ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాల రూపంలో 24 కోట్ల 22 లక్షల 28 వేల 523 రూపాయలు లబ్ధి చేకూర డం జరిగిందని పేర్కొన్నారు.అనంతరం పార్టీ జెండా ను ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం అరుణరెడ్డి ఈ.ఓ.పి.ఆర్.డి మోహన్,ఏం.ఈ ఓ2 చంద్ర శేఖర్ మండల జెసిఎస్ కన్వీనర్ షేక్ ఖాదర్ భాష,సర్పం చులు గోవిందు సుధ,చల్లా హంసవేణి,సాయిరాం ప్రభాకర్ రాజు,పంచాయతీ కార్యదర్శి మస్తాన్,సచివాలయ కన్వీనర్ పర్వతా ల మురిగేష్,నాయకులు దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి,రామ్ ప్రసాద్ రాజు,వెంకటేష్ రాజు శ్రీనుయాదవ్,రామ్మూర్తిరాజు,సుబ్బరాయులు, గృహసారథులు,గ్రామ వాలంటీర్లు,సచివాల సిబ్బంది పాల్గొన్నా రు.